విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం / మే 23 / 2023



# బీఆర్ఎస్ ఓటమే లక్ష్యం..!

- మంత్రిపై ఓ బచ్చాను పోటీపెట్టి గెలిపిస్తా
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి ఖాయం
- ఖమ్మం ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎంపీ పొంగులేటి
- హాజరైన మాజీమంత్రి జూపల్లి, కోదండరామ్

**ఖమ్మం, మే 2(విజయం న్యూస్):** బీఆర్ఎస్ ఓటమే తమ లక్ష్యమని, వచ్చే ఎన్నికల్లో ఉమ్మడిజిల్లాలోని పది నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అందరినీ ఓడించి తీరుతామని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం రాత్రి ఖమ్మం వైఎసఆర్నగర్ సమీపంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. జిల్లా నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ జన సమితి (టీజేఎస్) అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం హాజరయ్యారు. తొలుత పొంగులేటిశ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తాను ఏ పార్టీలో చేరేది? ఎక్కడ పోటీచేసేది? సమయం సందర్భం వచ్చినప్పుడు ప్రకటిస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ సహా మంత్రులందరినీ ఓడించేందకు రాష్ట్రమంతా తిరుగుతానని, జిల్లా మంత్రిపై తానే పోటీచేయాల్సిన అవసరంలేదని, ఆయనపై ఓ బచ్చాను పోటీపెట్టి గెలిపిస్తానని సవాల్ విసిరారు. ఐదు నెలల తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని, ఇప్పుడు తమపై కక్షతో వ్యవహరిస్తున్న వారిని వదలబోమని, ఇప్పుడు తమపై పెట్టిన కేసులన్నిటిని పోలీసు అధికారులు చంకలోపెట్టుకుని వచ్చి క్షమాపణ చెప్పి రద్దు చేయాల్సివస్తుందన్నారు. తనకు పార్టీలేదని, జెండా లేదని

2లో..

# థాంక్యూ అజయ్ సార్..



- ప్రతి జర్నలిస్ట్ కు ఇండ్ల స్థలం వస్తుంది
- మీరు ఇల్లు కట్టుకుంటే చూడాలని ఉంది
- టీజేఎఫ్ సభలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- సంకల్పం నాది, సహకారం చేసింది ముఖ్యమంత్రి కేసీఆర్
- డిసెంబర్18 నాడు టీజేఎఫ్ సభలో అల్లం నారాయణకి నేను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాను.
- జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో మౌలిక వసతులతో పాటు ఒక కమ్యూనిటీ హాలు, బస్తీ దావఖాన కూడా నిర్మాణం చేసి ఇస్తాం
- రాష్ట్ర దశాబ్ది అవతరణ ఉత్సవాల్లోనే ఇళ్లపట్టాలిచ్చేందుకు కృషి చేస్తున్నాను.
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందరి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటా
- సీఎం కెసిఆర్ తో మాట్లాడి ఖమ్మం లో ఇల్లు కట్టుకునే జర్నలిస్టులు అందరికీ ప్రత్యేక కోటా కింద గృహలక్ష్మి పథకం ఇప్పిస్తా
- థాంక్యూ మంత్రి గారు.. పేరుతో టీజేఎఫ్ నిర్వహించిన అభినందన సభ సూపర్ హిట్..

2లో..

# కాలాన్ని అనుసరించి వ్యవసాయ పనులను చేపట్టాలి

- నాణ్యమైన విత్తనాలను రైతులకు అందే విధంగా చూడాలి
- సమీక్ష సమావేశంలో అధికారులకు సూచించిన విత్తనాభివద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు



**ఖమ్మం, మే 22(విజయం న్యూస్):** వ్యవసాయ కాలాన్ని అనుసరించి, వ్యవసాయ పనులను చేపట్టాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి, వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లతో విత్తన పంపిణీపై చైర్మన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో కావాల్సిన విత్తనాలు నాణ్యమైనవి, సకాలంలో అందించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి 2లో..



# సర్ధార్ పటేల్ స్టేడియానికి అంతర్జాతీయ స్థాయి క్రీడా సౌకర్యాలు

**క్రీడాకారులు సద్వినియోగం చేసుకొండి**

**చీఫ్ మినిష్టర్ కప్ 2023 క్రీడా పోటీలను ప్రారంభించిన మంత్రి పువ్వాడ**



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం నగరం సర్దార్ పటేట్ స్టేడియంలో అంతర్జాతీయ స్థాయిలో క్రీడా సౌకర్యాలు కల్పించడం జరిగిందని, క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని ఖమ్మం జిల్లా ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి చాటిచెప్పాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వా అజయ్ కుమార్ అన్నారు. సోమవారం సర్దార్ పటేల్ స్టేడియం నందు నగరపాలక సంస్థ అధ్వర్యంలో చీఫ్ మినిష్టర్ కప్%--%2023 పేరున నిర్వహిస్తున్న పలు క్రీడలలో భాగంగా ఆర్చరీ, వాలీబాల్, కబడ్డి, ఫుట్ బాల్ క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. 2లో..

# సర్ధార్ పటేల్ స్టేడియానికి అంతర్జాతీయ స్థాయి క్రీడా సౌకర్యాలు



**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం సర్ధార్ పటేల్ స్టేడియంను అన్ని హంగులతో, క్రీడాకారులకు సకల వసతులు, సౌకర్యాలతో తీర్చిదిద్దామని పేర్కొన్నారు. అన్ని క్రీడలకు కావాల్సిన సౌకర్యాలను కల్పించామని, క్రీడాకారులు వారి క్రీడల్లో పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. ఇంతకు ముందు కేవలం ఒక్క కార్యాలయ భవనం మాత్రమే ఉండి మొత్తం గ్రౌండ్ ఉన్న స్టేడియంలో అనేక సౌకర్యాలు, సేవలు కల్పించి అన్ని క్రీడలకు నిలయంగా మర్చామన్నరు. మండల స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు, క్రీడల నిర్వహకులకు మంత్రి మేమెంటోలను అందజేశారు. జిల్లా కలెక్టర్ వి .పి . గౌతమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో క్రీడాకారులలో ఉత్తేజం నింపేందుకు చీఫ్ మినిస్టర్స్ కప్-2023 క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గత వారం రోజులుగా నిర్వహించిన టోర్నమెంట్‌లో వాలీబాల్, కోకో, కబడ్డి అథ్లటిక్స్, ఫుట్‌బాల్ పోటీలలో మండల స్థాయిలో, మున్సిపాలిటీ స్థాయి పోటీలలో 6200 మంది పాల్గొని 1233 మంది క్రీడాకారులు సెలక్షన్ అయి జిల్లా స్థాయి టోర్నమెంట్‌కి రావడం జరిగిందన్నారు. ఇవ్వే కాకుండా జిల్లా స్థాయిలో స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్, టెన్నీస్ క్రీడలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిధులు సమకూర్చడం జరిగిందన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యుల చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల హామీ నిధులతో డార్మిటరీ బ్లాక్, ట్రైనింగ్ సెంటర్స్ నిర్మించడం జరిగిందన్నారు. నైపుణ్యత కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయికి పోటీ పడేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి నియోజకవర్గాలలో 5 కోట్ల వ్యయంతో గ్రీన్ బెల్ట్ స్టేడియంల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మంత్రివర్యుల చొరవతో జిల్లా స్థాయిలో ఖమ్మం నగరంలో సర్ధార్ పటేల్ స్టేడియంలో ఇండోర్ బాస్కెట్‌బాల్ కోర్టు, టెన్నీస్ కోర్టు, స్కేటింగ్ రింక్, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు సమకూర్చడం జరిగిందన్నారు. ఇలాంటి సౌకర్యాలు తెలంగాణలో ఒక్క హైద్రాబాద్ నగరంలో తప్ప మరెక్కడ లేవని ఇప్పుడు మన ఖమ్మం నగరంలో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఇటీవలే క్రికెట్ స్టేడియంలో డే అండ్ నైట్ మ్యాచ్‌ల నిర్వహణకు ఫ్లడల్కైట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డి.సి.సి.బి. చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర్ శర్మ, జిల్లా క్రీడా అధికారి పరంధామ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# థాంక్యూ అజయ్ సార్



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ఖమ్మం జిల్లా జర్నలిస్టులు థాంక్యూ చెప్పారు.. జిల్లా కేంద్రంలో పనిచేసే ప్రతి అక్రిడేషన్ కల్గిన జర్నలిస్ట్ కు ఇండ్ల స్థలం ఇస్తామని మాటిచ్చిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఆ మాటను నిలబెట్టుకోవడంతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు 'థాంక్యూ మంత్రిగారు' పేరుతో అభినందన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఆ సభలో మంత్రి పువ్వాడను ఘనంగా సన్మానించారు. ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తానని టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా మహాసభలో మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణకి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. 23 ఎకరాల స్థలాన్ని సాధించడంలో సంకల్పం మాత్రమే తనదని , సహకారం చేసింది మాత్రం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని, ఈ క్రెడిట్ కేసీఆర్ గారికి దక్కుతుందని మంత్రి అన్నారు. తనకు సహకరించిన మంత్రి హరీష్ రావు గారికి, జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలం అందిస్తామని, ముఖ్యమంత్రి కేసీఆర్ గారితో మాట్లాడి ప్రత్యేక కోటా కింద గృహలక్ష్మి పథకాన్ని కూడా వర్తింప చేస్తానని టీజేఎఫ్ సన్మాన సభలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హామీ ఇచ్చారు. టీజేఎఫ్ తో తనకు, బీఆర్ఎస్ పార్టీకి పేగు బంధం ఉన్నదని ఆయన గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన సందర్భంగా జూన్ రెండు నుంచి ఉత్సవాల నిర్వహిస్తున్నామని, 21 రోజులపాటు సాగే ఈ శుభ దినాల్లోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలని సామెత ఉన్నదని, ముందు తాను ఖమ్మం నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలను కేటాయించి ఆ తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టులందరికీ సొంత ఇంటి స్థలాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను హైదరాబాద్ వెళుతున్నానని రెండు మూడు రోజుల్లో ఖమ్మం జర్నలిస్టులకు సంబంధించినటువంటి అధికారిక ప్రక్రియ జీవో కాపీలు తీసుకొని వస్తానని, వచ్చిన వెంటనే స్థలాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడదామని మంత్రి పువ్వాడ అజయ్ కుమారన్నారు. అపూర్వ సన్మానం చేసిన టీజీఎఫ్ కు రుణపడి ఉంటారని జర్నలిస్టులు ఇంత పెద్ద ఎత్తున ఒక రాజకీయ నాయకుడికి సన్మానం చేయడం తానెప్పుడూ చూడలేదని పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తాను ఏ లబ్ది ఆశించలేదని , మీ గుండెల్లో స్థానాన్ని మాత్రం పదిలంగా ఉంచితే చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్



కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, టియుడబ్ల్యూజే టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఐజేయు జాతీయ నాయకులు సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టెంజూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా కార్యదర్శి రజినీకాంత్, టీజేఎఫ్ పట్టణ అధ్యక్షులు రాఘవ, గుద్దేటి రమేష్ , విజేత, భాస్కర్, రామారావు, తదితరులు పాల్గొన్నారు

# కాలాన్ని అనుసరించి వ్యవసాయ పనులను చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి..**

అధిక దిగుబడి రావాలంటే ఏ రకమైన విత్తనాలు వాడాలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పచ్చి ఎరువు విత్తనాల విషయంలో ఖమ్మం జిల్లా ప్రతి సంవత్సరం మొదటి స్థానంలో ఉన్నట్లు, ఈ సంవత్సరం మొదటి స్థానంలో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులను చైతన్య పరచి సొసైటీలు, పిఏసిఎస్ లు అమ్మకం ప్రారంభించాలన్నారు. డిమాండ్ ఉన్న రకాలకు కొరత లేకుండా చూడాలన్నారు. ప్రతి రకం పరీక్షల అనంతరం తెప్పించాలన్నారు. లాభసాటిగా ఉన్న రకాలపై రైతులతో చర్చించి, మంచి రకాలు పండించి, ఎక్కువ ఆదాయం పొందేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆలస్యంగా విత్తడం వల్ల, ఆలస్యంగా పంట చేతికి వస్తుందని, దీంతో అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలతో నష్టం సంభవించి, రైతులు నష్టపోతారని అన్నారు. మార్చి నెలాఖరు నాటికి పంట మొదలుపెట్టాలన్నారు. యాసంగి, వానా కాలం సీజన్లను అడ్వాన్స్ చేసుకోవాలన్నారు. ఎన్ఎస్ పి కాల్వ నీటిని బట్టి విత్తడం చేయడం ద్వారా చివరి ఆయకట్టు రైతులు ఆలస్యంగా విత్తడం చేస్తున్నారన్నారు. సాగునీటి గురించి వేచియుండక, విత్తనాలు నాటాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, ఎస్బి ఏసీపీ ప్రసన్నకుమార్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఓటమే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి..**

కొందరు అంటున్నారని, తనకు జెండా లేకపోయినా పార్టీ లేకపోయినా ప్రజాభిమానం ఉందన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో కొందరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, మంత్రి అనుచరులు గుట్టలు మట్టి తవ్వుకుపోతున్నారని, ఖాళీస్థలాలు కబ్జాచేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, స్వేచ్ఛగా అన్నం తినే పరిస్థితిలేదని. అభివృద్ధి పేరుతో అవినీతి చేస్తున్నారని విమర్శించారు. మూడోసారీ కేసీఆర్ మాయమాటలను నమ్మే పరిస్థితి లేదని, ప్రజాకోర్టులో బీఆర్ఎస్ అభ్యర్థులకు శిక్ష తప్పదన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో కేసీఆర్ అన్ని వర్గాలను మోసగించారని, చివరకు రాష్ట్రసాధనకోసం నాడు పోరాడిన వారిని కూడా అవమానిస్తున్నారని, ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని, ప్రొఫెసర్ కోదండరాంతోపాటు రేవంతరెడ్డి, ఈటల రాజేందర్, బండి సంజయ్, పలువురు ఉద్యమకారులను జైలుకు పంపారని మండిపడ్డారు. రైతుబంధు, రుణమాఫీ, నిరుద్యోగభృతి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇల్లు కట్టుకోవడానికి రూ.3 లక్షలు, దళితులకు మూడెకరాలు, దళితబంధు.. ఇలా పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టారని, దీంతో కేసీఆర్ పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్.. నిజాం తరహా పాలన చూపుతున్నారని, ఆయన పాలనను అంతం చేసేందకు ప్రజాస్వామ్య తెలంగాణ సాధించేందుకు ప్రతీ ఒక్కరు కదిలి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రసాధన ఉద్యమాలు చేసిన వారిని గౌరవించకుండా స్వరాష్ట్రంలో జైలుకు పంపుతూ అవమానిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో సిద్ధిపేట, సిరిసిల్ల, గజ్వేల్ లాంటి నియోజకవర్గాలు తప్పా బాగుపడిన ప్రాం తాలేమీ లేవన్నారు. కేసీఆర్ పథకాలు చెప్పడానికి చూడడానికి ఆకర్షణీయంగా ఉంటాయని, ఆచరణలో విఫలమే అవుతాయన్నారు. ఎన్నికల మేనిఫేస్టోలో చెప్పిన ఎన్నో అంశాలను మరిచి ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ పాలకులకు గుణపాఠం తప్పదన్నారు. 40కేజీల ధాన్యం బస్తాకు 4కేజీల తారం తీస్తున్నా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త రాజకీయాలు కావాలని, ప్ర భుత్వం చేసిన అభివృద్ధి చెప్పేందుకు వచ్చే నెల 2వ తేదీ నుంచి డప్పు చాటింపు వస్తుందని చెబుతున్నారని, కానీ ప్రజలు తమకు ఒరిగిందేమిటో ఆ చాటింపు సమయంలో ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రూ.10వేల పంటనష్టపరిహారం ఇస్తానన్న వ్యక్తి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని, ధాన్యంలో తరుగు, నిరుద్యోగ భృతి, డబుల్‌ఇళ్లు, మిషన్‌బగీరథ, ప్రశ్నపత్రాల లీకేజీ లాంటి అంశాలపై నిలదీయాలన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి.. తమ కుటుంబ ఆస్తులు పెంచుకుంటున్నారని, అహంకారంతో ఆధిపత్యం కొనసాగించాలని చూస్తున్నారని.. ఆ కుటుంబం చెర నుంచి రాష్ట్రాన్ని విడిపించుకునేందుకు పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈసభలో భద్రాద్రి జడ్పీచైర్మన కోరం కనకయ్య, డీసీసీబీ మాజీ చైర్మన మువ్వా విజయ్‌బాబు, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన బొర్రా రాజశేఖర్, నాయకులు సూతకాని జయపాల్, బానోతు విజయబాయి, పిడమర్తి రవి, కోటా రాంబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, మలీదుజగన, పాల్గొన్నారు.

# రంగంలోకి మడత దంపతులు

- ఇల్లందు మండల పట్టణాల్లో వరస పర్యటనలు
- బాధితులకు పరామర్శలు, కొన్ని చోట్ల విరాళాలు
- మాజీ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ లకు భ్రమరాదం పడుతున్న ప్రజలు
- త్వరలో భారీ వ్యూహరచనకు సమయత్వం




(ఇల్లందు-విజయం న్యూస్)

ఆ దంపతులిద్దరూ చైర్మన్, మాజీ చైర్మన్లు ఇల్లందు మండల పట్టణ ప్రజలకు సుపరిచితులు.పది రూపాయలు వస్తే ఐదు రూపాయలు ప్రజాసేవకు ఉపయోగిస్తారు. కులాలకతీతంగా మతాలకతీతంగా విరాళాలు అందజేస్తుంటారు. ఇల్లందులో ప్రతి కుటుంబం వారితో లబ్ధి పొందింది. ఇప్పుడు ఆ దంపతులు రాజకీయ రీఎంట్రీ ఇస్తున్నారు. కొన్ని రోజులుగా పత్రిక ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం ఇప్పుడు రంగంలో దిగి తన కార్యకర్తలు అనుచరులతో సమావేశ లు నిర్వహిస్తున్నారు. మిగతా మండలాల్లో తన స్నేహితులతో రాజకీయ భాగస్వామ్యం పంచుకునేందుకు వ్యూహరచన చేస్తున్నారు. ఆ ఇద్దరు ప్రజాసేవంటే మక్కువ ఎక్కువ సహాయం అర్థిస్తే ఆదుకునే తపన. కష్ట, నష్టాలు చూసిన వ్యక్తులు .గనుక ఎదుటి వ్యక్తి కి ఎంతో కొంత సహాయం చేసే గుణం .ఉన్న దంపతులు. వారి పట్ల ఇల్లందు పట్టణ, మండల ప్రజల్లో విపరీతమైన ప్రేమను రాగాలున్నాయి. ఈరోజు ఆ దంపతులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం పట్ల అందరూ హర్షిస్తూ స్వాగతిస్తున్నారు. పెళ్లిళ్లు ఫంక్షన్లు బాధిత





కుటుంబాలను ఎప్పటికప్పుడు పరామర్శిస్తూ వారి మనలను అందుకుంటున్నారు.

### - మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం

మడత వెంకట్ గౌడ్ 30 ఏళ్ల రాజకీయ చరిత్ర. విద్యార్థి సంఘం నుంచి 20 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు అనుభవించారు.ఐదు సంవత్సరాలు మున్సిపల్ వైస్ చైర్మన్గా తన వంతు విధులు నిర్వహించారు.ఆ తర్వాత రిజర్వేషన్ మారడంతో ఆయన సతీమణి మడత రమా వెంకట్ గౌడ్ మున్సిపల్ పీఠాన్ని అలంకరించారు.తనదైన శైలిలో సూపరిపాలనందిస్తూ ప్రజల మన్ననలు అందుకున్నారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలు మారాయి. చెక్కుచెదనుపట్టున్న నాయకుడు మడత వెంకట గౌడ్. కొన్ని కారణాలు వెనకబడ్డాడు. ఈ కథ చెప్తే.. కర్ణుడికి సావుకి 100 కారణాలు ఉంటాయని చరిత్ర చెబుతుంది. ఆయన ఓటమికి ఒక బలమైన కారణం ఉంది. ఈ విషయం పట్టణ ప్రజలందరికీ తెలుసు. అందుకే ఆ దంపతుల ప్రత్యక్ష రాజకీయం పట్ల అందరూ సంబరపడుతున్నారు. గతంలో ఆయన జరిగిన అన్యాయాన్ని తిప్పికొట్టేందుకు వేచి చూస్తున్నారు.

### - సుపరిపాలనందించిన చైర్మన్గా గుర్తింపు తెచ్చుకున్నారు

ఐదేళ్లపాటు ప్రజలకు సుపరిపాలన అందించారు. పరిపాలించిన కాలంలో డిఎంఎఫ్ నిధులు కింద 85 కోర్టు మంజూరు చేయించారు. అదనంగా మరో 20 కోట్లు వివిధ రూపాలుగా తీసుకొచ్చారు.ఇన్ని నిధులు రాబెట్టిన చరిత్ర గతంలో కానీ, ప్రస్తుతం కానీ లేదు నాయకురాలు పట్ల ప్రజల ఆదరణ ఏమి తగ్గలేదు. ఎక్కడికి వెళ్ళినా ప్రజల స్వాగతం పలుకుతున్నారు.

### - ఆపదకు ఆపద్బాంధవులు

ఆపద వచ్చిందంటే ఆ దంపతులు ఆదుకుంటారు. ఎంతోమందికి అనారోగ్య రీత్యా, శుభకార్యాలకు తన వంతు సహకరించారు. విరాళాలు క్రైస్తవ, మైనార్టీ, హిందువుల ఆలయాలకు పెద్ద ఎత్తున అందించిన సహాయం వారి చరిత్ర. పదవి సహాయం చేస్తూ ముందుకు సాగుతున్నారు ఆదర అభిమానులను చురగొంటున్నారు. అందుకే గత నాలుగేళ్లు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్న ప్రజలకు మాత్రం దగ్గరగానే ఉంటున్నారు.

### - ఈసారి దసరా ఉత్సవాలకు పెద్దపీట

ఇల్లందు దసరా ఉత్సవాలు అంటే వెంకట్ గౌడ్ గుర్తుకొస్తాడు మైసూర్ దసరా ఉత్సవాల తరహా లో నిర్వహించిన చరిత్ర ఆయనకే సొంతం. సుమారు 20 ఏళ్లపాటు దసరా ఉత్సవాల నిర్వహిస్తూ యువతకు అన్ని వర్గాల ప్రజలకు దగ్గరయ్యారు. అంతకుముందు వినాయక ఉత్సవాలను ఎక్కడలేని విధంగా ఇల్లందులో నిర్వహించిన చరిత్ర. ఎన్ని విగ్రహాలు ఇల్లందు పట్టణ, మండలాల్లో ఏర్పాటు చేస్తే వారందరికీ తన వంతు సహాయాన్ని అందించిన చరిత్ర సృష్టించిన వ్యక్తి. అందుకే ఆ దంపతులిద్దరి పట్ల ప్రజలు అభిమానాలు తగ్గలేదు. ఆయన రాజకీయ నిర్ణయం ఏం తీసుకుంటారనేది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# చింతకాని ఎస్ఐ అక్రమాలపై కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన సిపిఎం

**(చింతకాని -విజయం న్యూస్):**

చింతకాని ఎస్ఐ పొదిల వెంకన్న వివాదాస్పద తీరుపై సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పలువురు బాధితులతో కలిసి సిపి విష్ణు వారియర్ కు సోమవారం ఫిర్యాదు చేశారు. చింతకాని ఎస్ఐ గా పనిచేస్తున్న వెంకన్న మండలంలో వరస దొంగతనాలు జరుగుతున్న పట్టించుకోకుం డా.. ఫిర్యాదు చేసిన బాధితు లనే తిట్టటం, అసభ్యకరంగా దూషించటం, అవమానించటం లాంటి సంఘటన జరుగుతు న్నాయని కమిషనర్ కు ఇచ్చిన ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మండలంలో పలు భూవివాదాల్లో బాధితులను బెదిరించడం, ఎలాంటి విచారణ లేకుండా భూ సమస్యలపై కేసులు పెట్టడం లాంటిది అనైతిక చర్యలకు ఎస్సై పాల్పడుతున్నట్లు వారు పేర్కొన్నారు. భూమి వివాదంలో తలదూర్చి ఇరువర్గాల వద్ద పెద్ద మొత్తంలో వసూలు చేసి తమకు అన్యాయం చేస్తున్నట్లు కూడా బాధితులు సీపీ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. నామవరం గ్రామానికి చెందిన రైతు పగడాల హరీష్ 15 క్వింటాళ్ల మిర్చి దొంగతనం




జరిగిందని ఏడాది క్రితం పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసి.. కాళ్లు అరిగేలా ఆరు నెలల పాటు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగితే కానీ కేసు నమోదు చేశారని కానీ ఆ కేసు పై నేటి వరకు విచారణ లో ఎలాంటి పురోగతి లేదని వాళ్ళు సిపి దృష్టికి తీసుకెళ్లారు. న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్కు వెళ్లిన హరీష్ పై ఎస్సై కర్కశంగా మాట్లాడుతూ... నీపైనే కేసు పెడతానని బాధితుడిని బెదిరించారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు . చింతకానికి చెందిన దేశబోయిన వెంకటేశ్వర్లు 1,50,000 విలువ చేసే 100 నాటు కోళ్ల అపహరణకు గురైనట్లు ఫిర్యాదు చేసి... నిందితుడి వివరాలు తెలియచేసినా... సెటిల్మెంట్ మీరే చేసుకోండి అని బాధితులను బెదిరించారని ఫిర్యాదుల పేర్కొన్నారు. వందనం, నాగులవంచ గ్రామాల్లో వరుస చైన్ స్నాచింగ్లు, దొంగతనాలు జరిగినా వాటిపై ఎలాంటి విచారణ చేపట్టలేదు. వందనం, గ్రామాల్లో భూవివాదాలు, సివిల్ కేసుల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎస్సై ఓ వర్గం వారికి కొమ్ముకాసి పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడినట్లు బాధితులు సీపీ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో శాంతిభద్రతలు పట్టించుకోకుండా కేవలం పోలీస్ స్టేషన్లో భూదందాలు, సెటిల్మెంట్లు బెదిరించటం, అక్రమార్కుల వద్ద డబ్బులు తీసుకుని బాధితులకు అన్యాయం చేయటం వంటి సంఘటనపై పూర్తి విచారణ చేపట్టి ఎస్సై వెంకన్న పై చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కమిషనర్ విచారణకు ఆదేశించినట్టు సిపిఎం నాయకులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు., జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. విక్రమ్, సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు.. మండల కమిటీ సభ్యులు దేశపోయిన ఉపేందర్, బాధితులు పగడాల హరీష్, దేశబోయిన బాబురావు, ఆళ్ల మాధవరావు పర్వత లింగాచారి తదితరులు పాల్గొన్నారు

# ఉత్సావాలు సరే..... ముందు పంట నష్ట పరిహారం యివ్వండి

**కంట్లో కన్నీళ్ళు - గుండెల్లో ఆందోళన - రైతులు ఉద్యమాల్లో ఎలా పాల్గొంటారు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు డిమాండ్**

**ఖమ్మం, మే 22(విజయంన్యూస్):**

తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలకు ముందు ముఖ్యమంత్రి ప్రకటించిన పంట నష్ట పరిహారం డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 2 నుండి 20 రోజుల పాటు తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించటమే కాకుండా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయటానికి కేటాయింపులు చేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు వారంలో పరిహారం యిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాలో ప్రకటించి రెండు నెలలు అయ్యిందని ఇంత వరకు పరిహారం గురించి మంత్రులు, ఎం.ఎల్.ఎ.లు మాట్లాడటం లేదన్నారు. రైతులకు పరిహారం యివ్వటానికి లేని డబ్బులు సంబురాలకు ఎలా వచ్చాయన్నారు. దశాబ్దంలో శతాబ్దం అభివృద్ధి అంటున్నారు కానీ, దశాబ్దంలో వేల కోట్ల రూపాయల పంట నష్టం జరిగితే పైసా యివ్వలేదన్నారు.



రాష్ట్రంలో పంటల బీమా పథకమే లేదన్నారు. కంట్లో కన్నీళ్ళు, గుండెల్లో బండెడు బాధతో వున్న రైతులు సంతోషంగా ఉత్సవాలలో ఎలా పాల్గొంటారని ఆయన ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రైతులు, మొక్కజొన్న రైతులు నెలల తరబడి పడిగాపులు కాస్తున్నారని, వర్షాలతో పంటలు తడిచిపోతుంటే ఆందోళన చెందుతున్నారని, కాంటాలు, ట్రాన్స్‌పోర్ట్ లేక రైతులు అరిగోస పడుతుంటే ఉత్సవాలు ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. జూన్ 2వ తేదీకి ముందే నష్ట పరిహారంతో ధాన్యం, మొక్కజొన్న పంటలు మొత్తం కొనుగోలు చేయాలని, రుణ మాఫీ పూర్తిచేయాలని నున్నా డిమాండ్ చేశారు.

# గ్రీవెన్స్ డే దరఖాస్తులకు ప్రాధాన్యతనివ్వండి

**- సమస్యలను త్వరగా పరిష్కరించండి**

ఖమ్మంప్రతినిధి, మే 22(విజయం న్యూస్):

గ్రీవిన్స్ డే దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం "గ్రీవెన్స్ డే" ను పురస్కరించుకుని ఐడిఓసి లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలిస్తూ, ఆయా శాఖాధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా కల్లూరు మండలం చెన్నూరు గ్రామం నుండి జక్కుల తిరుపతమ్మ, తాను బిఎస్సి నర్సింగ్ పూర్తి చేసినట్లు, ఎంఎల్ హెచ్ పి ఉద్యోగం కోసం దరఖాస్తు చేసినట్లు, తన దరఖాస్తును పరిశీలించి, ఉద్యోగం ఇప్పించగలందులకు కోరగా, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని పరిశీలించి, తగుచర్య తీసుకొనవాల్సినదిగా ఆదేశించారు. ఖమ్మం నుండి ఎస్కె. మాదార్ సాహెబ్, ఆర్టీసీ కాంప్లెక్స్ లో వాటర్ వాటిల్స్ అధిక ధరలకు అమ్ముతున్నట్లు ఫిర్యాదుచేయగా, ఆర్టీసీ డిఎం ను విచారించి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మధిర మండలం మాటూరు గ్రామం నుండి గొల్లమండల ముత్తయ్య, ఎస్సి సొసైటీ భూమికి సంబంధించి, సర్వే నెంబర్ 955లో 0.20 ఎకరాలను సాగుచేసుకుంటున్నట్లు, అట్టి దానిని సర్వే చేశారు కానీ ఆన్లైన్లో



నమోదు చేసులేదని తగుచర్యకై కోరగా, మధిర తహసీల్దార్ కు విచారణకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రిక్కా బజార్ నుండి టి జ్యోతిలక్ష్మి, తాను ధాంసలాపురం సర్వే నెం. 12 నందు 104.22 చదరపు గజాలు భూమి కొన్నట్లు, అట్టి భూమిలో 54.22 చదరపు గజాల్లో రైల్వే బ్రిడ్జి వేసే క్రమంలో వాగును మళ్లించారని, కావున అట్టి భూమికి పరిహారం ఇప్పించుటకుగాని, వేరే చోట ప్లాట్ కేటాయించుటకు గాను కోరగా, ఆర్ అండ్ బి ఇంజనీరును పరిశీలించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం తాటిపూడి గ్రామం నుండి సిహెచ్. వెంకటేశ్వర్లు తాను 95 శాతం వికలాంగుడినని, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నుండి దుగ్గిరాల వెంకన్న, తనకు డబల్ బెడ్ రూం ఇల్లు మంజూరుకు కోరగా, తహసీల్దార్ ను పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. పెనుబల్లి మండలం మండాలపాడు నుండి కోటగిరి శ్రీదేవి, సర్వే నెం. 2/ఇ లో తనకు చెందిన 15 కుంటల భూమిని ఇరుప్రక్కల వారు ఆక్రమించినట్లు, న్యాయం కొరకు కోరగా, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ను విచారణకు కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి నుండి బానోతు శంకర్, బానోతు అనిల్ లు సర్వే నెం. 548 లో ఉన్న 14.17 గుంటల భూమిని గిరిజనేతరులు ఆక్రమించినట్లు, ఎల్ టిఆర్ భూ బదలాయింపు నిషేధ చట్టం ప్రకారం కేసు నమోదుకు కోరగా, తహసీల్దార్ కు పరిశీలనకు కలెక్టర్ ఆదేశించారు. వేంసూరు మండలం రామన్నపాలెం గ్రామ ప్రజలు నల్లకుంట చెరువు శిఖం భూమిని కొందరు ఆక్రమించినట్లు, ఆక్రమనదారులపై చర్యలకు కోరగా, తహసీల్దార్ కు విచారణకు ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం పొలిశెట్టిగూడెం నుండి అప్పలరాజు, సర్వే నెం. 772 లో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా సాగుచేసుకుంటున్నారని, వారిపై చర్యలకు కోరగా, తహసీల్దార్ ను పరిశీలించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, శిక్షణా ఐపీఎస్ అవినాష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారిణి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీకి కార్యాచరణ చేపట్టండి

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, మే 22(విజయం న్యూస్):**

రెండో విడత గొర్రెల పంపిణీకి కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో అధికారులతో రెండో విడత గొర్రెల పంపిణీపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గొర్రెల పెంపకం దారుల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి, ప్రజల అవసరాలకు స్థానికంగా మాంసం లభ్యతకు గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక చేసి, మొదటి విడతగా 16 వేల మంది గొల్ల, కూర్మలకు గొర్రెల యూనిట్లు అందజేసినట్లు ఆయన అన్నారు. రెండో విడత క్రింద 16 వేల 844 మంది గొల్ల, కూర్మలకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాల్సి ఉందని ఆయన తెలిపారు. 10 వేల 200 మంది లబ్దిదారుడి వాటా డీడీలు చెల్లించినట్లు, డీడీలు కట్టని వారికి అవగాహన కల్పించి, వెంటనే చెల్లించేలా చూడాలన్నారు. కొత్తగా లబ్ధిదారులకు అవకాశం లేదని, లబ్దిదారుల్లో చనిపోయిన వారుంటే, వారి చట్టబద్ధమైన వారసులకు యూనిట్ల అందజేతకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాకు ఆంధ్రప్రదేశ్



రాష్ట్రంలోని ప్రకాశం, నెల్లూరు, కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లాల నుండి గొర్రెలను సేకరించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు చేసినట్లు ఆయన అన్నారు. గొర్రెల ఎంపికలో లబ్దిదారులను భాగస్వామ్యం చేయాలన్నారు. గొర్రెల సేకరణ ప్రక్రియ జిల్లా అధికారులు చేపడతారని, ఎంపిడిఓ లు సహాయ సేకరణ అధికారులుగా ఉంటారని ఆయన తెలిపారు. జిల్లా అధికారులకు మండలాల కేటాయింపు, సేకరించాల్సిన గొర్రెల యూనిట్ల జాబితా ఇవ్వనున్నట్లు, వీరికి రాష్ట్ర అధికారుల టెక్నీకల్ టీమ్ గొర్రెల ఆరోగ్యం తదితరాలపై ఎంపికకు సహకరిస్తారని ఆయన అన్నారు. గొల్ల, కూర్మలకు కుల ధ్రువీకరణ పత్రాల జారీకి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి, త్వరితగతిన జారీకి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లను కలెక్టర్ ఆదేశించారు. రీసైకిల్ కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. చెక్ పోస్టులు ఏర్పాటుచేయాలని, ఇన్సూరెన్స్, ట్యాగింగ్ ప్రక్రియ చేయాలని ఆయన అన్నారు. జిల్లాకు చేరిన గొర్రెల యూనిట్ ల వైద్యం, సలహాలు, సూచనలు పశు వైద్యాధికారులు పకడ్బందీగా అందించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ట్రైయిని ఐపీఎస్ అవినాష్ కుమార్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, జిల్లా పశు సంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# విత్తన దుకాణాలపై టాస్క్ ఫోర్స్ తనిఖీ

**ఏన్కూరు మే 22(విజయం న్యూస్)**

మండలంలోని విత్తన దుకాణాలపై సోమవారం టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీ చేశారు. విత్తన ప్యాకెట్లను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికృత డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని సూచించారు. లూజు, గుడ్డ సంచుల్లోని విత్తనాలు కొనుగోలు చేసి మోసపోద్దని అన్నారు. గ్రామాల్లో రహస్యంగా విక్రయించే వారి సమాచారాన్ని తమకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో నరసింహారావు, ఎస్సై బాదావత్ రవి, సిబ్బంది పాల్గొన్నారు



# జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లోఏన్కూరు ద్వితీయ స్థానం

**ఏన్కూరు మే 22 (విజయం న్యూస్)**

జిల్లా స్థాయి ఖమ్మంలో సోమవారం జరిగిన సీఎం కప్ క్రీడా పోటీల్లో కబడ్డీ విభాగంలో ఏన్కూరు మండల జట్టు ద్వితీయ స్థానం గెలుపొంది, రాష్ట్రస్థాయికి ఎంపికైంది. రాష్ట్రస్థాయికి నాచారం చెందిన యశ్వంత్, కృష్ణ ప్రసాదులు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారిని వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, శోభన్ అభినందించారు.

# ఖమ్మం నగరంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

నగరంలో అన్ని మౌలిక వసతులను కల్పించి ఖమ్మం నగరాన్ని సుందర నగరంగా తీర్చి దిద్దామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి పలు డివిజన్‌లలో రూ.60 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా 16వ డివిజన్ దంసలాపురం న్యు కాలనిలో రూ.20 లక్షలతో, 18వ డివిజన్ రామకృష్ణ నగర్ లో రూ.20 లక్షలతో, 19వ డివిజన్ శ్రీరాం నగర్ రోడ్ నెం.1 లో రూ.20 లక్షలతో వి.డి.ఎఫ్ టెక్నాలీజతో సి.సి రోడ్లను నిర్మించడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నగరంలో డివైడర్స్, సెంట్రల్ లైటింగ్, జంక్షన్ల నిర్మాణలు పూర్తి చేసి హైద్రాబాదు నగరానికి ధీటుగా నగరాన్ని తీర్చిదిదామన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్‌లు మెడారపు వెంకటేశ్వర్లు, మందడపు లక్ష్మీమనోహర్, చామకూరి వెంకన్న, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వరరావు, కొల్లు పద్మ, స్థానిక ప్రజాప్రతినిధులు అంజిరెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మారినేని జాకబ్ గ్రేస్ సంస్థల అవినీతిపై ఈడి దర్యాప్తు జరిపించాలి




**(ఖమ్మం-విజయంన్యూస్)**

గొస్పెల్ ఫర్ ట్రైబిల్ సోషల్ సర్వీస్ సొసైటీ (జీటీఎస్ఎస్ఎస్) సంస్థను స్థాపించి వేల కోట్ల రూపాయలును ట్రైబల్ సోషల్ సర్వీస్ సొసైటీ పేరు మీద సంపాదించి దానిని గ్రేస్ సర్వీస్ సొసైటీ (జీఎస్ఎస్) గా మార్చి ఆస్తులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అతనికి నార్కో ఎనాలసిస్ టెస్టింగ్ చేయాలి. నిజ నిర్ధారణ పరీక్ష చేస్తే వాస్తవాలు వెళ్లడవుతాయి ఆదివాసి పాస్టర్లను మోసం చేయడంతో పాటు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , ఖమ్మం జిల్లా, నల్గొండ జిల్లా, మహబూబ్ నగర్ జిల్లా, హైదరాబాద్ జిల్లా ఆంధ్ర ప్రాంతం, ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో వేల కోట్ల ఆస్తులు కలిగి ఉండడాన్ని మేము తీవ్ర స్థాయిలో ఖండిస్తున్నాం అన్నారు. అందుకే సిబిఐ , ఈడి దర్యాప్తు జరిపి అక్రమ సంపాదనను, ఆస్తులను స్వాధీనం చేసుకొని ప్రభుత్వానికి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. పేద పిల్లలను అడ్డం పెట్టుకొని వారి పొట్టను కొట్టి మీరు సాగిస్తున్న అవినీతి అక్రమాలపై ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తామన్నారు. హైదరాబాదులో ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తాం. ఆదివాసి ముద్దుబిడ్డలను ట్రైబల్ పాస్టర్స్ ను మోసం చేయడం ఒక ఎత్తైతే, ఇతర దేశాలకు వెళ్లి కోట్లాది రూపాయలు పండింగ్ తెచ్చుకొని వేల కోట్ల రూపాయలు దొంగ ఎకౌంట్ లతో సంపాదించినావు అని ఆరోపించారు. ఇప్పటికే మీ మీద ఫిర్యాదు ఇవ్వడానికి వందల మంది బయటకు వస్తున్నారంటే భవిష్యత్తులో ఎంతమంది వస్తారు అనేది ముందు ముందు తెలుస్తుంది. మిమ్మల్ని తీహార్ జైలుకు పంపే దాకా మా పోరాటం ఆగదు. పెద్ద మొత్తంలో పేరు మోసిన బడా నాయకులు బినామీ పేర్లు ఉన్నట్లు తెలుస్తుందని ఆరోపించారు. ఈ విషయాల పై ఆదివాసి పాస్టర్లు తెలంగాణ రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ మాట్లాడుతూ రాజీలేని పోరాటం చేస్తామని, జాకబ్ ను అరెస్టు చేసి, ఆస్తులు లను జప్తు చేసి, తీహార్ జైలుకు పంపే దాకా పోరాటం ఆగదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ పాస్టర్స్ సభ్యులు దేవదాసు , క్రీస్తు దాసు, జోసెఫ్ దానియేలు, రవిబాబు, నాగ శ్రీరాములు, నాగభూషణం, లక్ష్మయ్య వీరితో పాటు మొత్తం 50 మంది పోస్టర్లు పాల్గొన్నారు.

# తమ్మినేని వీరభద్రం కు అభివందనలు తెలిపిన వీఆర్ఏ జేఏసీ

**(ఖమ్మం-విజయంన్యూస్)**

వీఆర్ఏ లు రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె చేసి, రెగ్యులరేషన్ ఇతర పెండింగ్ సమస్యలు సాధించుకున్న వీఆర్ఏలకు అండగా నిలబడిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కు వీఆర్ఏ జేఏసీ కృతజ్ఞతగా అభినందనలు తెలియజేసింది. సోమవారం ఖమ్మం సుందరయ్య భవనంలో తమ్మినేని కలిసి వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర నాయకులు శాలువా తో సన్మానం చేసి, బో కే ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏ జేఏసీ కో చైర్మన్ రమేష్ బహదూర్, సెక్రెటరీ జనరల్ ఎస్కే దాదేమియా మాట్లాడుతూ మా వీఆర్ఏల పోరాటం కు మొదటి నుండి అండగా నిలబడి మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి మూడు దఫాలుగా బహిరంగ లేఖలు ముఖ్యమంత్రికి రాశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి అధికారులు మంత్రుల దృష్టికి మా సమస్యను తీసుకుపోయి పరిష్కారం చేయుటకు తమ్మినేని గారు చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. వీఆర్ఏల సమ్మె పోరాటం జరిగినన్ని రోజులు హైదరాబాద్ లో ఉన్న సుందరయ్య విజ్ఞాన కేంద్రం, మాకినేని బసవపున్నయ్య భవనాలు మా పోరాటానికి, సభలు సమావేశాలు పెట్టుకోవడానికి అవకాశం కల్పించి మా సమ్మె పోరాటానికి అండ దండ కల్పించిన తమ్మినేని వీరభద్రం గారికి రాష్ట్రంలో ఉన్న 23,000 మంది వీఆర్ఏలు రుణపడి ఉన్నారని వారు అన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం గారు మాట్లాడుతూ వీఆర్ఏలు అన్ని సంఘాలు ఐక్యమై జేఏసీగా ఏర్పడి సమరశీలంగా పోరాటం చెయ్యటం ఫలితంగానే ప్రభుత్వం దిగి వచ్చి మీ సమస్యలు పరిష్కరించిందని నూతన సెక్రటేరియట్ లో మొదటి క్యాబినెట్ సమావేశంలో వీఆర్ఏల రెగ్యులరైజేషన్ ప్రకటించటం హర్షించదగినది. వెంటనే వీఆర్ఏలకు క్యాబినెట్ నిర్ణయం ప్రకారం




జీవోలను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తమ్మినేని వీరభద్రాన్ని కలిసిన వారిలో వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ వంగూరు రాములు, పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు, బండి రమేష్, బి సరళ, రాంబాబు, కోటేశ్వరరావు, వై విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. ఎస్ కే రఫీ మాధవ నాయుడు ఉమామహేశ్వరరావు ఖమ్మం జిల్లా వీఆర్ఏ జేఏసీ చైర్మన్ అజీజ్ ఖాన్, భరత్ జానీ మియా తదితర నాయకులు పాల్గొన్నారు.

# కూలీలు, బిల్లర్స్ సభ్యుల నడుమ గొడవ

## గాంధీచౌక్ లో పరస్పర వాధన పడిన కూలీలు, బిల్లర్స్

## ఘటన స్థలానికి చేరుకుని గొడవను సద్దుమనిగించిన త్రీ టౌన్ పోలీసులు



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఖమ్మం త్రీ టౌన్ గాంధీ చౌక్ అడ్డాపై సోమవారం బిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు కరపత్రాన్ని పంచుతున్న సమయంలో అడ్డాపై ఉన్న తాపీ మేస్త్రులు మరియు సుతారీ కూలీలు అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక త్రీ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సద్దుమనిగించారు. సుతారి కూలీలు పనిచేస్తున్న తరుణంలో బిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు కొన్నిచోట్ల దాడులకు పాల్పడుతున్నారని తాపీ మేస్త్రీల యూనియన్ నాయకులు మహాజన బిల్డింగ్ వర్కర్స్ యూనియాన్ నాయకులు ఆరోపించారు. ఈ విషయంపై తాపీ మేస్త్రీలు మరియు సుతారి కూలీలు తీవ్రంగా ఖండిస్తూ గాంధీ చౌక్ అడ్డ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ మరియు క్రెడాయి వారు నిర్ణయించిన రేట్లకే తాపీ మేస్త్రీలు పనులు ఒప్పుకుని చేయాలని అనడం సరైంది కాదని, నిత్యావసర వస్తువులు గ్యాస్ ధరలు విపరీతముగా పెరిగిన కారణంగా రెక్కల కష్టము మీద బ్రతికే సుతార్లు, కూలీలను దృష్టిలో ఉంచుకుని ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్, క్రెడాయి, ఖమ్మం నగర ప్రజలు, గృహ నిర్మాణ యజమానులు సహకరించాలని ఖమ్మం పట్టణ తాపీ మేస్త్రీల యూనియన్, మహాజన బిల్డింగ్ వర్కర్స్ యూనియాన్ వారు కోరారు.



# పేద ఆడబిడ్డలకు ఆసరానే కల్యాణలక్ష్మి పథకం

## - లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేసిన మంత్రి పువ్వాడ అజయ్

**ఖమ్మం మే,22(విజయంన్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మీ, షాది ముభారక్ పథకం ద్వారా పేద ప్రజలకు ఆర్థిక చేయూత నందించి ఎంతో ఆసరాగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం విడిఓస్ కాలనీ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం కార్పొరేషన్‌లో- 83, రఘునాథపాలెం-8 మంది మొత్తం 91 మంది లబ్ధిదారులకు రూ.91.10 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందిలు పడవద్దు అనే ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. పేదలకు ఆర్థిక చేయూతనందించే క్యాక్రమాలను నిరంతరాయంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో పేద, నిరుపేద కుటుంబాల్లో ఆడ పిల్ల పెండ్లి చేయాలంటే అప్పుచేయాల్సి వచ్చేదని నేడు పేదింటి ఆడ పిల్ల పెండ్లికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించి తల్లిదండ్రులకు భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. కళ్యాణ లక్ష్మీ/ షాదిముబారక్ పథకం క్రింది నేటి వరకు 8315 చెక్కులకు గాను 78.21 కోట్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులకు భోజనాలు వడ్డించి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో నగర మేయోర్ పునుకొల్లు నీరజ, రెవిన్యూ డివిజన్ అధికారి రవీంద్రనాథ్, తహశీల్దార్ శ్కెలజ , కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, కమర్తపు మురళి, వలరాజు,మాక్బుల్, పాలేపు విజయ, రుద్రగాని శ్రీదేవి,గజ్జల లక్ష్మి, రెవెన్యూ అధికారులు సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్‌కు వినతి చేసిన గిరిజనులు

**(కూసుమంచి-విజయంన్యూస్)**

భారతీయ సర్వాసమాజ్ మహా సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మద్దిసేట్టి సామేలు ఆదేశాల మేరకు ఇల్లు లేని నిరుపేదలకు పక్క ఇల్లు, సీసీ రోడ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కూసుమంచి తహసీల్దార్ మీనన్ కు వినతి పత్రం సంఘం నాయకులు అందించారు. సంఘం మండల అధ్యక్షుడు బానోతు రవి నాయక్ మాట్లాడుతూ నిరుపేదలని సర్వే నివేదిక ప్రకారం గుర్తించి ప్రభుత్వ నికి పంపిస్తాము అని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. తహసీల్దార్ కు ధన్యవాదాలు తెలియ జేస్తూ ఈ కార్యక్రమంలో వడిత్య భారత్ కుమార్, జవహర్ లాల్, బానోతు కాంతారావు, జగపతి, నాగేష్ పాల్గొన్నారు.